
## సన్మానం



తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్(సీఏటీ)చైర్మన్‌గా వెంకటరమణ ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి బాస్ అధ్యక్షుడు క్యాతం రాధాక్రిష్ణ, కొండల్, సాయి, కృప, బాలాజీ లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

– అబిడ్స్, ఫిబ్రవరి 2

## వీరమాతలు చూపిన మార్గాన్ని అనుసరించాలి



విద్యార్థులతో బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశర్లు, ఉపాధ్యక్షురాలు సుజాత తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2: జాతీయ గౌరవాన్ని నిలిపిన మహనీయులను మరువొద్దని, వీరమాతలు చూపిన మార్గంలో బాలికలు వారిని అనుసరించాలని తెలంగాణ బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో షీరోలుగా నిలిచిన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించారు. భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పురుషులతో పాటు మహిళలు సమానమే అని అన్నారు. తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షురాలు కె. సుజాత, ఈ . మమత, కవయిత్రి రూప రుక్మిణి, నవీన్, బ్రాహ్మణి, మంజు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం కూడా బాగుండాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2: శారీక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా బాగుండాలని అప్పుడే మనిషి అనుకున్నది సాధించగలుతాడని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి అన్నారు. ఆదివారం సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పీవీ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభావతిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నడువండి నడిపించండి అనే లక్ష్యంతో క్లబ్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు వి.నాగభూషణం, 301 డిస్టిక్ గవర్నర్ లింగ ప్రకాశ్‌గుప్తా, గవర్నర్ చీఫ్ కోఆర్డినేటర్ సంపత్‌రెడ్డి, మురళీకృష్ణ, వాకర్స్ క్లబ్ ప్రధాన కర్యాదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కల్యాణినాయక్, డాక్టర్ సునీల్, మాజీ అధ్యక్షుడు ఎస్.రమేశ్‌రెడ్డి, శైలజ, ఆర్.వివేక్, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేకర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా నుమాయిష్





నుమాయిష్‌కు హాజరైన సందర్శకులు

అబిడ్స్,ఫిబ్రవరి 2 : అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన(నుమాయిష్)లో ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకులు పోటెత్తారు. వివిధ స్టాళ్లలో ఎక్కడ చూసినా జనసందోహం కనిపించింది.

**వెల్ బేబీ షో...**

అదేవిధంగా నుమాయిష్‌లో ఆదివారం వెల్ బేబీ షోని ఘనంగా నిర్వహించారు. ఎగ్జిబిషన్ సొసైటీ, యశోద ఆసుపత్రిల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన ఈ షోలో 0 నుంచి 3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పలు ఆట పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యశోద హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ లింగయ్య, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్, సొసైటీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ఎంసీ సభ్యులు డాక్టర్ మురళీ మోహన్, డాక్టర్ జీవన్, అడ్మిన్ డాక్టర్ శ్రీనివాస్, కన్వీనర్ డాక్టర్ ఎన్. సంజీవ్‌కుమార్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ మల్లేశ్వరి, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ సురేశ్‌లతో కలిసి ఆటపోటీలలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు.



వెల్‌బేబీ షోలో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

## రాండేవో- 2025 విత్ హెచ్‌ఆర్ సదస్సు




టోలిచౌకి సమీపంలో ఉన్న షేక్‌పేట్ జి.నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజీలో జినారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీఅండ్ సైన్స్(జీఎన్ఐటీఎస్), స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ మేనేజ్‌మెంట్(ఎస్ఓఐఎం) ల సంయుక్త ఆధ్వర్యంలో రాండేవో– 2025 విత్ హెచ్‌ఆర్ లీడర్స్ ఒక రోజు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎన్ఐటీఎస్ వైస్ చైర్ పర్సన్ జి.శ్రీవిద్యారెడ్డి నాయకత్వంలో 20 మందికి పైగా హెచ్‌ఆర్ నిపుణులు సమావేశమయ్యారు. ప్యానెల్ చర్చలలో హెచ్‌ఆర్ నాయకులు మానవ వనరులపై విద్యార్థులకు సలహాలు ఇచ్చారు. ఈ సదస్సులో డీన్ సామల నాగరాజ్, ఎ. అనూరాధ, డాక్టర్ రీనాదాస్, ప్రియాంక రాయ్, జయపాల్ రెడ్డి, ప్రేమ్‌కుమార్ పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 2

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన




నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 2 : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, యోగా నేర్పిస్తే చదువుల్లో రాణిస్తారని స్లేట్‌స్కూల్ చైర్మన్ వాసిరెడ్డి అమర్‌నాథ్ అన్నారు. స్కూల్ 14వ వార్షికోత్సవాలు రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ వాసిరెడ్డి అమర్‌నాథ్, ప్రిన్సిపాల్ సునీత హాజరై విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ .. రాబోయే రోబో యుగంలో పిల్లలకు మంచి జీవితం ఉండాలంటే పిల్లలో సోషల్ ఇంటెలిన్స్, క్రిటికల్ థింకింగ్ స్కిల్స్ నైపుణ్యాలను పెంచాలని, టెక్నాలజికి బానిసలు కాకుండా అర్థవంతంగా వాడుకోవడం నేర్పించాలని అన్నారు. అనంతరం పిల్లలు ఆకట్టుకునే అభినయాలు, నృత్యాలు ప్రదర్శించి తల్లిదండ్రులను, వీక్షకులకు కనువిందు చేశారు.

## బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే కాలేరు పరామర్శ



బీఆర్ఎస్ నాయకుడు సురేశ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెంకటేశ్

అంబర్‌పేట, ఫిబ్రవరి 2 : అనారోగ్యంతో బాధపడుతున్న నల్లకుంట డివిజన్ ఇందిరానగర్ బస్తీ అధ్యక్షుడు ప్రకాశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేశ్‌లను ఆదివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పరామర్శించారు. ఉదయం వారి ఇండ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి గెలుసుకున్నారు. వీరు కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఇందిరానగర్ బస్తీ ప్రధాన కార్యదర్శి శంకర్‌గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించడంతో పాటు వైద్యానికి ఆర్థిక సాయం చేశారు.

## జగద్గురు మహారాజ్ పాదుకల దర్శనం



జగద్గురు రామానందచార్య పాదుకలను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా తదితరులు

కాచిగూడ, ఫిబ్రవరి 2: గోల్నాకలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అనంతశ్రీ విభూషిత జగద్గురు రామానందచార్య శ్రీ స్వామి నరేంద్రచార్యజీ మహారాజ్ పాదుకలను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, వాసు, భీంరాజ్, సంతోష్, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నానల్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన



అభివృద్ధి విషయంలో రాజీ పడేదిలేదని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ అన్నారు. అదివారం నానల్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నసీరుద్దీన్ కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. నియోజకర్గం అన్ని ప్రాంతాలల్లో డ్రైనేజీ, రోడ్లు, సీవరేజీ వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.

– మెహిదీపట్నం

# నందరాజ్‌గౌడ్ 32వ వర్ధంతి



నందరాజ్‌గౌడ్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న ఎన్. గౌతంరావు

అంబర్‌పేట, ఫిబ్రవరి 2: ఐఎస్ఐ ఉగ్రవాదుల చేతిలో హత్యకు గురైన అయోధ్య కరసేవక్, మాజీ కార్పొరేటర్, షాహిద్ నందరాజ్‌గౌడ్ 32వ వర్ధంతి ఆదివారం బాగ్‌అంబర్‌పేటలోని ఆయన స్మారకస్థూపం వద్ద జరిగింది. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, కార్పొరేటర్లు వై.అమృత, కన్నె ఉమారమేశ్‌యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.కృష్ణాగౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఈ. అజయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ శ్యాంరాజ్, జి.మల్లేశ్, మాజీ కార్పొరేటర్లు వనం రమేశ్, అడప చంద్రమౌళి, దత్తూ, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చుక్క జగన్, ఎం.రోహిత్ నందరాజ్‌గౌడ్, లలితా నందరాజ్‌గౌడ్ తదితరులు ఆయన స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షాహిద్ నందరాజ్‌గౌడ్ చేసిన సేవలు, క్రమశిక్షణతో పార్టీకి పని చేయడం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ సమావేశాలు.. స్వాగతిస్తాం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 2: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం స్వాగతిస్తామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి అన్నారు. మందకృష్ణ మాదిగ చంద్రబాబుపై ప్రేమ రేవంత్‌రెడ్డిపై కుట్ర చేస్తున్నారని, మాదిగల న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ చౌరస్తాలోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రేమ కురిపిస్తున్నాడని, అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేస్తామని పదుల సార్లు బహిరంగ సభల్లో, అనేక సమావేశాల్లో ప్రకటించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నంద్రు నరసింహామాదిగ,రింగు రాంబాబు, మీసాల మల్లేశం, వరలక్ష్మి, బోరెల్లి సురేశ్, బోయిని ఎల్లేశ్, సాయిలు, దేవరకొండ నరేశ్, జోగు గణేశ్, మీసాల మహేశ్‌కృష్ణ, వేణు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన సీసీరోడ్డు పనులు చేపట్టాలి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 2: బోయిన్‌పల్లి తోకట్ట విలేజ్‌లోని గ్రేవ్ యార్డ్ ప్రాంతంలో చేపట్టాల్సిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని బోర్డు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులను బస్తీకి చెందిన ఎనముల విజయ్, మధుతో పాటు స్థానికులు కోరారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ ఒకటో వార్డు నుంచి ఆరో వార్డు వరకు కనిక్టివిటీ, గ్రేవ్ యార్డ్ ప్రాంతంలో సీసీరోడ్డు నిర్మాణం కోసం సుమారు రూ.50లక్షల నిధులను 2023 మే 10వ తేదీన జరిగిన కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో మంజూరు చేశారని తెలిపారు. రెండేళ్లు కావస్తున్నా పనులకు సంబంధించి ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్మశానవాటికకు వచ్చే సందర్భంలో ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికంగా దారి సరిగా లేకపోవడంతో అనేక ఇక్కట్లకు గురికావాల్సి వస్తుందన్నారు. బోర్డులో తీసుకున్న నిర్ణయాలకే దిక్కులేకపోవడం శోచనీయమన్నారు. ప్రధానంగా రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్లు వేయకుండా తోకట్ట విలేజ్‌పై అధికారులు శీతకన్ను వేస్తున్నారని మండిపడ్డారు. బోర్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నా ఇక్కడ మాత్రం పనులు చేపట్టకపోవడంలో మర్మమేమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు.

# బీసీల వ్యతిరేకి మోదీ అని ఈ బడ్జెట్‌తో తేలింది



మాట్లాడుతున్న జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్

కాచిగూడ, ఫిబ్రవరి 2 : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రూ. 50.65 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు గతంలో కంటే తక్కువ కేటాయించి, దేశంలోని 75 కోట్ల మంది బీసీల మనోభావాలను ప్రధాని మోదీ కించపరిచారని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ అన్నారు. ఆదివారం నింబోలిఅడ్డా కార్యాలయంలో రాష్ట్ర బీసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు లక్ష కోట్లు కేటాయించేలా తక్షణమే మోదీ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశపరిచి సవరించాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం బీసీల వ్యతిరేకని ఈ బడ్జెట్‌తో తేట తెల్లమైందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బీసీల సత్తా ఎంటో మోదీ ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. పి.కృష్ణ, ముత్యాల్‌రావు, ప్రశాంత్ నిమ్‌కర్, కిశోర్‌గౌడ్, సత్యపాల్‌సింగ్, భాస్కర్, ప్రదీప్‌గౌడ్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న దండి వెంకట్, బీఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాశ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్రంగా అన్యాయం చేసిందని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని బీఎల్‌పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధికి తగిన నిధులు సాధించడంలో తెలగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని ఆరోపించారు. ఉత్తర తెలంగాణ నుంచి నేటికీ లక్షలాది మంది బహుజన శ్రామికవర్గ ప్రజలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వలసలు పోతున్నారని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అకవాశాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. దేశంలోని ఆధిపత్య వర్గాలు, గురరాత్ కార్పొరేట్ గుత్తేదారులకు కాసుల వర్షం కురిపించే విధంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో బీఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధిరాములు పాల్గొన్నారు.

## దోమల బెడద లేకుండా చర్యలు



మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తొలగింపు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బోయిని దర్శన్

జియాగూడ, ఫిబ్రవరి 2 : ప్రజలకు దోమల బెడద లేకుండా మూసీలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోయిని దర్శన్ అన్నారు. అదివారం ఏంటమాలజీ సిబ్బందితో కలిసి డివిజన్ పరిధిలోని పురానాపూల్ నుంచి కేశవస్వామినగర్ వరకు గల మూసీలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్ పరిధిలో కొంత కాలంగా దోమల వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల కారణంగా నిత్యం మూసీ పరివాహక ప్రాంతాలల్లో పరిశుభ్రత, గుర్రపుడెక్క తొలగింపు పలనులను చేపడుతున్నామన్నారు. డివిజన్‌ను ఆనుకొని మూసీనది ఉండడంతో దోమలు పెరుగుతున్నాయని, దీంతో రాత్రి పగలు తేడా లేకుండా దోమలు కుడుతున్నాయన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలను చెత్త, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొనేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

అంబర్‌పేట, ఫిబ్రవరి 2 : కరెంటు స్తంభాల ఏర్పాటు కోసం ఈ నెల 3వ తేదీ సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు సీబీడీ–సీ2 ఏడీఈ జి. నాగేశ్వర్‌రావు తెలిపారు.

### ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

11కేవీ బర్కత్‌పుర బస్ డిపో ఫీడర్(33/11కేవీ ఫీవర్ హాస్పిటల్ ఎస్ఎస్) పరిధిలోని బర్కత్‌పుర బస్ డిపో, రత్నానగర్, బీజేపీ కార్యాలయం, అరవింద్ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష పెరిగిపోయింది



సదస్సులో మాట్లాడుతున్న విశ్రాంత జస్టిస్ చంద్రకుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2: రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వ వివక్ష పెరిగిపోయిందని విశ్రాంత జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర వివక్ష చూపారాని తెలిపారు. అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (న్యూ)ఏఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక సదస్సును నిర్వహించారు. చంద్రకుమార్ హాజరై మాట్లాడారు. అన్నిరకాల ఉత్పత్తులు చేసేది కార్మికవర్గమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్నారని అన్నారు. కార్మికులపైన శ్రమభారాన్ని పెంచుతూ కార్మిక వర్గానికి గతంలో ఉన్న ప్రయోజనాలను రద్దు చేస్తున్నారని విమర్శించారు. విశ్రాంత ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి, ఏఐఎఫ్‌టీయూ న్యూ అధ్యక్షుడు కామ్రేడ్ గుర్రం విజయ్‌కుమార్, ఏఐకేఎంకేఎస్ నాయకుడు ప్రసాద్, ఏఐఎఫ్‌టీయూ న్యూ కేంద్ర కమిటీ నాయకుడు గణేశ్ పండా, కిషోర్ బాబు, తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, రామచందర్, ప్రసాద్, రుద్రారపు ఎల్లన్న పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి ద్వారానే వికసిత్ భారత్



జ్యోతి వెలిగించిన సమావేశాన్ని ప్రారంభిస్తున్న మనోజ్ సిన్హా

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 2: గ్రామాభివృద్ధి ద్వారానే వికసిత్ భారత్ సాధ్యమవుతుందని జమ్మూ–కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అన్నారు. దేశం పురోగాభివృద్ధి సాధించాలంటే విద్య ఎంతో ముఖ్యమని చెప్పారు. బనారస్ హిందూ యూనివర్సిటీ (బీహెచ్‌యూ) ఐఐసీటీలోని వివేకానంద ఆడిటోరియంలో మహామహన్ మాలవ్య మిషన్–బీహెచ్‌యూ పూర్వ విద్యార్థుల సంఘం సంయుక్తాధ్వర్యంలో ఆదివారం దక్షిణ భారత పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనోజ్ సిన్హా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్సిటీ ద్వారా ఉన్నత విద్యలోని అన్ని విభాగాలు ఒకే గొడుగు కిందికి వచ్చాయని చెప్పారు. సమాజ అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్రీయ పరిశోధన సంస్థలు కృషి చేయాలని సూచించారు. దేశ ఆర్థిక స్థితి పెరగాలంటే సైన్స్ అభివృద్ధి జరగాలని అన్నారు. కార్యక్రమంలో మాలవ్య మిషన్ జాతీయ అధ్యక్షుడు హరిశంకర్‌సింగ్, సెక్రెటరీ జనరల్ డాక్టర్ వేదప్రకాశ్‌సింగ్, మాజీ అధ్యక్షుడు ప్రభునారాయణ్, రాష్ట్ర అధ్యక్షుడు పదంచంద్‌జైన్, దక్షిణ భారత బీహెచ్‌యూ పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ డాక్టర్ గోపాల్‌రెడ్డి, కో కన్వీనర్ డాక్టర్ యూకే పాండే తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT: AT: L.B NAGAR**

O.S No. 147 Of 2023

Between:
Smt. Begari Manjula & others ... Plaintiffs
AND
Smt. Sidduluri Yadamma & others .... Defendants

To,
**1. Smt Godgu Bayamma,** W/o. Late Godgu Ramdas, aged about 41 years, Occ: Pvt. Service, **2. Smt Godgu Swarnalatha,** W/o. Santhosh, D/o.Late Godgu Ramdas, aged about 41 years, Occ: Pvt. Service, **3. Godgu Srinivas**, S/o. Late Godgu Ramdas, aged about 41 years, Occ: Pvt. Service, **4. Smt. Vijaya,** D/o. Late Godgu Ramdas, aged about 39 years, Occ: Household, 1 to 4 R/o. H.No.19-5-479/15, Nandimuslaiahguda, Kishanbagh, Bahadurpur, Hyderabad, T.S. ..Defendant No.2 to 5

Sirs/Madam,
Please take notice that the plaintiffs filed above Suit for Partition, separate possession and declaration to declare the registered documents as null and void against the defendants in respect of suit property A i.e., agriculture land bearing Sy.No.554/A, (554/AA, 554/AA1, 554/AA2), admeasuring Ac,8-30 gts., situated at Peddamangalaram Village & G.P., Moinabad Mandal, Ranga Reddy District, TS., and B Suit property i.e., agriculture land bearing Sy. No. 441, (441/A, 441/AA, 441/E,441/1, 441/ A1, 441/A/2/1, 441/A/2/2), admeasuring Ac. 10-28 gts,, situated at Kanakamamidi Village & G.P., Moinabad Mandal, Ranga Reddy District, T.S The above suit is posted to 07-02-2025 at 10.30 A.M., for your summons. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
**Kasoju Yadagiri** (AP3045/95) Advocate
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8. Cell: 9848827443.